చేర్యాల: మల్లారెడ్డిని సన్మానిస్తున్న మల్లన్న ఆలయ అర్చకులు

చేర్యాల: ఆలయ రాజగోపురం శుభ్రం చేస్తున్న అగ్నిమాపక సిబ్బంది

మల్లన్న ఆలయంలో డీసీపీ పూజలు

మల్లన్నను దర్శించుకున్న సినీ నటుడు సెల్వరాజ్

చేర్యాల, డిసెంబర్ 21: కొమురవెల్లి మల్లికార్జున స్వామిని రాచకొండ డీసీపీ సురుకంటి మల్లారెడ్డి శనివారం దర్శించుకున్నారు. సిద్దిపేట జిల్లా అడిషనల్ సీపీగా విధులు నిర్వహిస్తున్న ఆయన ఇటీవల రాచకొండ డీసీపీగా ఉద్యోగోన్నతిపై వెళ్లారు. అడిషనల్ సీపీగా విధులు నిర్వహిస్తున్న మల్లారెడ్డికి డీసీపీగా ఉద్యోగోన్నతి పొందడంతో ఆయన స్వామి వారిని దర్శించుకుని పూజలు చేశారు.ఈ సందర్భంగా ఆలయ అర్చకులు డీసీపీకి వేద ఆశీర్వచనం నిర్వహించి ప్రసాదం, స్వామి వారి చిత్రపటాన్ని అందజేశారు. కార్యక్రమంలో ఏఈవో బుద్ధి శ్రీనివాస్, పర్యవేక్షకులు శ్రీరాములు, సురేందర్‌రెడ్డి, ఎస్సై రాజు పాల్గొన్నారు.

'మల్లన్న'ను దర్శించుకున్న సినీ నటుడు సెల్వరాజ్

చేర్యాల, డిసెంబర్ 21: కొమురవెల్లి మల్లికార్జునస్వామిని సినీ నటుడు సెల్వరాజ్ శనివారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా స్వామివారి ఉత్సవ విగ్రహాల వద్ద ఆయన ప్రత్యేక పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. అర్చకులు ఆయన్ను సన్మానించి స్వామి వారి ప్రసాదాలు అందజేశారు.

మల్లన్న రాజగోపురాన్ని శుద్ధి చేసిన ఫైర్ సిబ్బంది

చేర్యాల, డిసెంబర్ 21: కొమురవెల్లి మల్లికార్జునస్వామి కల్యాణోత్సవం సందర్భంగా అగ్నిమాపక సిబ్బంది ఫైరింజన్‌తో కొమురవెల్లి మల్లన్న ఆలయ రాజగోపురాన్ని శుభ్రం చేశారు. ఫైరింజన్ రాజగోపురాన్ని శుభ్రం చేస్తుండడంతో భక్తులు ఆసక్తిగా తిలకించారు.

హామీల అమలులో కాంగ్రెస్ విఫలం

- సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు శెట్టిపల్లి సత్తిరెడ్డి

చేర్యాల: రాష్ట్ర మహాసభల కరపత్రాన్ని ఆవిష్కరిస్తున్న సీపీఎం నాయకులు

కొమురవెల్లి: సమావేశంలో మాట్లాడుతున్న మల్లారెడ్డి

చేర్యాల, డిసెంబర్ 21: కాంగ్రెస్ సర్కారు అధికారంలోకి వచ్చి సంవత్సరం దాటినా ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చడంలో విఫలమైందని సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు శెట్టిపల్లి సత్తిరెడ్డి ఆరోపించారు. చేర్యాల పట్టణంలోని పార్టీ కార్యాలయంలో శనివారం సీపీఎం రాష్ట్ర నాలుగో మహాసభలకు సంబంధించిన కరపత్రాన్ని నాయకులతో కలిసి ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జనవరి 25 నుంచి 28వ తేదీ వరకు సంగారెడ్డిలో రాష్ట్ర మహాసభలు కొనసాగనున్నట్లు తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేసే వరకూ సీపీఎం పోరాటాలు చేస్తుందన్నారు. నాయకులు గొర్రె శ్రీనివాస్, కొంగరి వెంకట్‌మావో, బండకింది అరుణ్‌కుమార్, నాగపురి కనకయ్య, స్వర్గం శ్రీకాంత్, తిరుపి, కరీం, రమేశ్, రవీందర్, సత్తయ్య, ఏజాస్ పాల్గొన్నారు.

మహాసభలను జయప్రదం చేయాలి

కొమురవెల్లి, డిసెంబర్ 21: సంగారెడ్డిలో జనవరి 25 నుంచి 28వతేదీ వరకు జరిగే సీపీఎం రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి కోరారు. శనివారం కొమురవెల్లిలో బి.కృష్ణారెడ్డి అధ్యక్షతన సీపీఎం మండల సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి ఆయన హాజరై మాట్లాడారు. జిల్లా కార్యదర్శి వర్గసభ్యుడు శెట్టిపల్లి సత్తిరెడ్డి, మండల కార్యదర్శి రవీందర్, అత్తిని శారద, తేలు ఇస్తారి పాల్గొన్నారు.

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందజేత

కొండపాక(కుకునూరుపల్లి), డిసెంబర్ 21: కుకునూరుపల్లి మండలంలోని బొబ్బాయిపల్లికి చెందిన పలువురు అనారోగ్యంతో దవాఖానలో చికిత్స పొందారు. బాధితులు శ్యామలకు రూ. 24వేలు, వెంకటలక్ష్మికి రూ.17,500, మేకల వినీతకు రూ.12వేలు, రాంరెడ్డికి రూ.20వేల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను శనివారం ఎన్ఆర్‌జీఎస్ స్టేట్ కౌన్సిల్ మాజీ సభ్యురాలు కోల సద్గుణారవీందర్ అందజేశారు.

తాడూరి మృతి తీరనిలోటు

కొమురవెల్లి, డిసెంబర్ 21 :మండలంలోని సీపీఐ ఐనాపూర్ గ్రామ శాఖ సీనియర్ నాయకుడు తాడూరి వెంకట్‌రెడ్డి మృతి పార్టీకి తీరని లోటని ఆపార్టీ జిల్లా కార్యవర్గసభ్యుడు అందె అశోక్ అన్నారు. శనివారం ఐనాపూర్‌లో మృతిచెందిన వెంకట్‌రెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించారు. వెంకట్‌రెడ్డి మృతదేహం వద్ద నివాళులర్పించారు. కార్యక్రమంలో సీపీఐ నాయకులు ఈరి భూమయ్య, కుడిక్యాల బాలమోహన్, బూరుగు సత్తయ్యగౌడ్, లక్ష్మీనర్సింహారెడ్డి, మల్లం అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ గ్రామీణ బ్యాంకుగా సేవలు

సిద్దిపేట టౌన్, డిసెంబర్ 21: ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంకు(ఏపీజీవీబీ)కు సంబంధించిన 493 శాఖలు తెలంగాణ గ్రామీణ బ్యాంకు(టీజీబీ)లో విలీనం కానున్నాయని రీజినల్ మేనేజర్ ఉదయ్‌కిరణ్ అన్నారు. సిద్దిపేట ఏపీజీవీబీ రీజినల్ కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణ గ్రామీణ బ్యాంకు పేరు మార్చుకొని జనవరి ఒకటి నుంచి ఖాతాదారులకు సేవలు అందిస్తామన్నారు. టీజీబీగా పేరు మార్పు ప్రక్రియలో తలెత్తే సాంకేతిక సమస్యల కారణంగా ఈనెల 28 నుంచి 31 వరకు బ్యాంకు సేవలకు అంతరాయం ఏర్పడుతుందన్నారు. ఈనెల 27వతేదీ లోపు ఖాతాదారులు తమ లావాదేవీలను పూర్తి చేసుకోవాలని సూచించారు. సమావేశంలో మేనేజర్ సతీశ్, బిజినెస్ మేనేజర్ రజాక్ పాషా, బ్యాంకు సిబ్బంది ధర్మరాజ్, రాజేశ్ పాల్గొన్నారు.

గజ్వేల్‌లో ప్లాగ్ మార్చ్

గజ్వేల్, డిసెంబర్ 21: శాంతి భద్రతల పరిరక్షణే ధ్యేయంగా పట్టణంలో శనివారం సాయంత్రం ర్యాపిడ్ యాక్షన్ ఫోర్స్ సిబ్బందితో కలిసి సీఐ సైదా ఆధ్వర్యంలో ప్లాగ్ మార్చ్ నిర్వహించారు. కార్యక్రమంలో

బకాయి వేతనాలు చెల్లించాలి

గజ్వేల్ ఆర్డీవో కార్యాలయం ఎదుట ధర్నా చేస్తున్న పంచాయతీ కార్మికులు

గజ్వేల్, డిసెంబర్ 21: గ్రామ పంచాయతీ కార్మికులకు బకాయిపడ్డ నాలుగు నుంచి ఆరు నెలల వేతనాలు వెంటనే చెల్లించాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు సందబోయిన ఎల్లయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం గజ్వేల్ ఐవోసీ కార్యాలయం ఎదుట గ్రామ పంచాయతీ కార్మికులు బకాయి పడ్డ వేతనాలు చెల్లించాలని కోరుతూ ధర్నా నిర్వహించి ఆర్డీవోకు వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామపంచాయతీ కార్మికులు అప్పులు చేసి జీవనం గడుపుతున్నారని, ప్రభుత్వం పంచాయతీ కార్మికుల పట్ల చులకన భావంతో చూస్తుందని విమర్శించారు. జిల్లా స్థాయి పంచాయతీ అధికారులు పనులు చేయిస్తున్నారు తప్పా జీతాలు వేయడం లేదన్నారు. కార్యక్రమంలో వెంకటాచారి, బాబురావు, ఎల్లం, కనకయ్య, మల్లేశం, నాగరాజు, స్వామి, చెన్నయ్య పాల్గొన్నారు.

మత్తు పదార్థాలకు బానిస కావద్దు

దౌల్తాబాద్‌లోని దుకాణంలో తనిఖీ చేస్తున్న ఏఎస్సై సాయిలు తదితరులు

రాయపోల్, డిసెంబర్ 21: యువత మత్తు పదార్థాలకు బానిస కావద్దని దౌల్తాబాద్ ఏఎస్సై సాయిలు సూచించారు. శనివారం దౌల్తాబాద్‌లోని పలు దుకాణాల్లో సోదాలు నిర్వహించి నిషేధిత పొగాకు పదార్థాలను స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత డ్రగ్స్‌కు బానిసై జీవితాలను పాడు చేసుకోవద్దని సూచించారు. మత్తు పదార్థాలు అమ్మడం, కొనడం నేరమన్నారు. సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, గ్రామాల్లో కొత్త వ్యక్తులు సంచరిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు.

అమిత్‌షా దిష్టిబొమ్మ దహనం

అమిత్‌షా దిష్టిబొమ్మను దహనం చేస్తున్న ప్రజాసంఘాల నాయకులు

సిద్దిపేట, డిసెంబర్ 21: భారత పార్లమెంట్ సాక్షిగా అంబేద్కర్‌ను అవమానపర్చే విధంగా మాట్లాడిన అమిత్‌షా కేంద్ర హోంమంత్రి పదవికి వెంటనే రాజీనామా చేయాలని ప్రజాసంఘాలు, రైతు సంఘం సీనియర్ నాయకులు నక్కల యాదవరెడ్డి, సీఐటీయూ జిల్లా కార్యదర్శి కాముని గోపాల స్వామి డిమాండ్ చేశారు. సీఐటీయూ, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం, రైతు సంఘం, ఐద్వా, ఎస్ఎఫ్ఐ, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో శనివారం సిద్దిపేట కొత్త బస్టాండ్ వద్ద అమిత్‌షా దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి రాళ్ల బండి శశిధర్, ఐద్వా జిల్లా అధ్యక్షురాలు సింగిరెడ్డి నవీన మాట్లాడారు. పార్లమెంట్ చరిత్రలో అమిత్‌షా వ్యంగ్యంగా మాట్లాడటం హేయమైన చర్య అన్నారు. కార్యక్రమంలో ప్రజాసంఘాల నాయకులు జాళిగపు శిరీష, అమ్ముల బాలనర్సయ్య, తాటోజు రవీంద్రాచారి, వంగ రవీందర్‌రెడ్డి, కాటం మధు, మండల భాస్కర్, ప్రభాకర్, కనకరాజు, విష్ణు, బత్తుల అభినవ్‌భాను, గుగులోత్‌రాజు నాయక్, చారి, కిరణ్ పాల్గొన్నారు.

బ్యాడ్మింటన్ పోటీలు ప్రారంభం

మాట్లాడుతున్న మున్సిపల్‌చైర్‌పర్సన్ ఆకుల రజితావెంకన్న

హుస్నాబాద్‌టౌన్, డిసెంబర్ 21: హుస్నాబాద్ షటిల్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ వార్షికోత్సవం, స్వర్ణీయ ఎస్సై జాన్‌విల్సన్ స్మారకార్థం శనివారం బ్యాడ్మింటన్ పోటీలు ప్రారంభమయ్యాయి. స్థానిక మినీ స్టేడియంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో మున్సిపల్‌చైర్‌పర్సన్ ఆకుల రజితా వెంకన్న, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కేడం లింగమూర్తి మాట్లాడుతూ హుస్నాబాద్ ప్రాంతం క్రీడలకు నిలయంగా మారిందన్నారు. ఈ ప్రాంతానికి చెందిన క్రీడాకారులు రాష్ట్ర, జాతీయ స్థాయికి ఎదిగారని కొనియాడారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్‌చైర్‌పర్సన్ అయిలేని అనిత, మాజీ ఎంపీపీ ఆకుల వెంకట్, వార్డు కౌన్సిలర్లు కొంకట నళినిదేవి, చిత్తారి పద్మ, అసోసియేషన్ నాయకులు వడ్డెపల్లి వెంకటరమణ, నిర్వాహకులు జాల రాజు, విజయ్, తిరుపతి, సాయికుమార్, వ్యాయామ ఉపాధ్యాయులు జంగపల్లి వెంకటనర్సయ్య, సత్యనారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

జిల్లా స్థాయి అథ్లెటిక్స్‌లో హుస్నాబాద్ విద్యార్థి ప్రతిభ



రిశ్వంత్‌ను అభినందిస్తున్న పాఠశాల హెచ్ఎం, ఉపాధ్యాయులు

హుస్నాబాద్, డిసెంబర్ 21: ఎస్‌జీఎఫ్ జిల్లా స్థాయి అథ్లెటిక్స్‌లో హుస్నాబాద్‌లోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలకు చెందిన జి.రిశ్వంత్ అనే విద్యార్థి ప్రతిభ కనబర్చి రెండు మెడల్స్ సాధించాడు. సిద్దిపేటలోని డిగ్రీ కళాశాల మైదానంలో జూనియర్ విభాగంలో జరిగిన 400 మీటర్ల పరుగుపందెంలో గోల్డ్ మెడల్, 200మీటర్ల పరుగుపందెంలో సిల్వర్ మెడల్ సాధించినట్లు ఎస్‌జీఎఫ్ కార్యదర్శి రావుల శ్రీనివాస్ తెలిపారు. పాఠశాలలో తొమ్మిదో తరగతి చదువుతున్న రిశ్వంత్‌ను శనివారం పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో హెచ్ఎం వాసుదేవరెడ్డి, ఉపాధ్యాయులు అభినందించారు. ఈ నెల 31వ తేదీ నుంచి హనుమకొండలో జరగనున్న రాష్ట్ర స్థాయి పోటీల్లో జిల్లా నుంచి రిశ్వంత్ ప్రాతినిధ్యం వహించనున్నారు.

విద్యా బోధనను దూరం చేస్తున్న ప్రభుత్వం

తహసీల్దార్ హరికృష్ణకు వినతి పత్రం అందజేస్తున్న విద్యార్థుల తల్లిదండ్రులు

మిరుదొడ్డి, డిసెంబర్ 21: రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం కారణంగా సర్వశిక్షా అభియాన్ ఉపాధ్యాయులు సమ్మె చేస్తున్న క్రమంలో పిల్లలకు కొన్ని రోజులుగా విద్యా బోధన అందడం లేదని మిరుదొడ్డి టౌన్‌లోని కస్తూర్బాగాంధీ బాలికల పాఠశాల, తహసీల్దార్ కార్యాలయం ఎదుట విద్యార్థుల తల్లిదండ్రులు శనివారం ఆందోళన చేపట్టారు. అనంతరం తహసీల్దార్ హరికృష్ణకు వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా విద్యార్థుల తల్లిదండ్రులు మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి సమస్యలు పరిష్కరించకపోవడంతోనే ఉపాధ్యాయులు సమ్మె చేస్తున్నారని, దీంతో పిల్లలు చదువుకు దూరమయ్యాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. టెన్త్ పరీక్షలు సమీస్తున్న క్రమంలో విద్యార్థులకు బోధన సక్రమంగా అందడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

సంఘీభావం తెలిపిన బీఆర్ఎస్ నాయకులు

కస్తూర్బాగాంధీ బాలికల పాఠశాల ఎదుట విద్యార్థుల తల్లిదండ్రులు చేపట్టిన ఆందోళనకు బీఆర్ఎస్ నాయకులు సంఘీభావం తెలిపారు.

విద్యార్థుల్లో పోటీతత్వం పెంపొందించాలి

- జిల్లా విద్యాధికారి శ్రీనివాస్‌రెడ్డి

మాట్లాడుతున్న డీఈవో శ్రీనివాస్‌రెడ్డి

చేర్యాల, డిసెంబర్ 21 : విద్యార్థుల్లో పోటీతత్వం పెంపొందించాలని జిల్లా విద్యాధికారి శ్రీనివాస్‌రెడ్డి ఉపాధ్యాయులకు సూచించారు. విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికితీయడంతో పాటు వారిలో పోటీతత్వం, సృజనాత్మకత, క్రమశిక్షణ, నైతిక విలువలు పెంపొందించాలన్నారు. మండలంలోని మున్యాల ఆదర్శ పాఠశాలలో మండల విద్యాధికారి రచ్చ కిష్టయ్య ఆధ్వర్యంలో మండల స్థాయి సెకండరీ పాఠశాల విద్యార్థుల క్విజ్ పోటీల్లో డీఈవో పాల్గొని విజేతలకు బహుమతులు అందజేశారు.ఈ సందర్భంగా మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ జె.భిక్షం అధ్యక్షతన జరిగిన సమావేశంలో డీఈవో మాట్లాడుతూ మండల స్థాయిలో ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసేందుకు మండల విద్యాధికారి క్విజ్ పోటీలు నిర్వహించడం అభినందనీయమన్నారు. క్విజ్ పోటీల్లో గుర్జకుంట ఉన్నత పాఠశాల విద్యార్థులు ప్రథమ బహుమతి, అర్జునపట్ల ఉన్నత పాఠశాల ద్వితీయ బహుమతి, ముస్త్యాల, తాడూరు ఉన్నత పాఠశాలల విద్యార్థులు తృతీయ బహుమతి సాధించగా, ఆకునూరు ఉన్నత పాఠశాల విద్యార్థులు ప్రోత్సాహక బహుమతి అందుకున్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

రోజూ ధ్యానం, యోగా చేయాలి

సిద్దిపేటలో ధ్యానం చేస్తున్న సొసైటీ సభ్యులు

తొగుట, డిసెంబర్ 21: మొదటి అంతర్జాతీయ ధ్యాన దినోత్సవం సందర్భంగా తొగుట మండల కేంద్రంలో ఉన్న పీఎస్‌లో సీఐ లతీఫ్ ఆధ్వర్యంలో ధ్యానం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోజూ ధ్యానం, యోగా చేయడం వల్ల ఎలాంటి గుండెజబ్బులు రావన్నారు. కార్యక్రమంలో తొగుట, బేగంపేట, కుకునూరుపల్లి ఎస్సైలు రవికాంతారావు, మహిపాల్‌రెడ్డి, శ్రీనివాస్, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సిద్దిపేటలో...

సిద్దిపేట, డిసెంబర్ 21: సిద్దిపేటలోని వ్యాస మహర్షి యోగా సొసైటీ, భారత స్వాభిమాన్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ధ్యాన దినోత్సవాన్ని నిర్వహించినట్లు సొసైటీ అధ్యక్షుడు నిమ్మ శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. యోగా శిక్షకులు తోట సతీశ్, స్వామి ట్రస్ట్ కార్యదర్శి రాములుతో కలిసి ఆయన మాట్లాడారు. శిక్షకురాలు తోట సంధ్య, సొసైటీ సభ్యులు బసవ రాజ్‌కుమార్, సురేశ్, నర్సింహులు, వాసవి, వనజ, మంజుల, ఉమమహేశ్వరి పాల్గొన్నారు.

ప్రాథమిక పాఠశాలల్లో ఫుడ్ ఫెస్టివల్

మిరుదొడ్డి: వివిధ రకాల వంటకాలను ప్రదర్శిస్తున్న విద్యార్థులు

కోహెడ: విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న ఎంఈవో పద్మయ్య

మిరుదొడ్డి, డిసెంబర్ 21 : మండలంలోని కాసులాబాద్ ప్రాథమిక పాఠశాలలో శనివారం ఉపాధ్యాయులు ఫుడ్ ఫెస్టివల్ నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఇంటివద్ద వివిధ రకాల వంటకాలు తయారు చేసి పాఠశాలలో ప్రదర్శించగా, ఉపాధ్యాయులు పరీక్షించారు. కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పౌష్టికాహారంపై అవగాహన

కోహెడ, డిసెంబర్ 21: మండలంలోని బస్వాపూర్ ప్రాథమిక పాఠశాలలో ఫుడ్ ఫెస్టివల్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండల విద్యాధికారి పద్మయ్య హాజరై పిల్లలకు పౌష్టికాహారంపై అవగాహన కల్పించారు. విద్యార్థులు తయారు చేసిన వంటకాలను ఆయన పరీక్షించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శంకరయ్య, ఉపాధ్యాయులు ధర్మయ్య, రాజిరెడ్డి, ధనలక్ష్మి, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్‌పర్సన్ రాధిక, విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యార్థులకు పౌష్టికాహారం అందించాలి

జగదేవపూర్, డిసెంబర్ 21: విద్యార్థులకు పౌష్టికాహారం అందించాలని బీజీవెంకటాపూర్ పాఠశాల హెచ్ఎం బొద్దు నాయక్ అన్నారు. మండలంలోని బీజీవెంకటాపూర్ పాఠశాలలో పేరెంట్ టీచర్ సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో ఆదర్శ పాఠశాల కమిటీ చైర్‌పర్సన్ స్వప్న, వలంటీర్ స్వరూప తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదాలు నివారించాలి



మాట్లాడుతున్న సీపీ అనురాధ

సిద్దిపేట కలెక్టరేట్,డిసెంబర్ 21: రోడ్డు ప్రమాదాల నివారణకు తగు జాగ్రత్తలు తీసుకోవాలని సీపీ డా. అనురాధ సూచించారు. జిల్లా కేంద్రంలోని కమిషనర్ కార్యాలయంలో శనివారం పోలీస్‌అధికారులతో పెండింగ్ కేసులపై ఆమె సమీక్ష సమావేశం నిర్వహించారు. 2023, 2024 అండర్ ఇన్వెస్టిగేషన్ కేసుల్లో గ్రేవ్, నాన్ గ్రేవ్ కేసులు గురించి ఏసీపీ,సీఐలను అడిగి తెలుసుకున్నారు. గర్ల్స్, మహిళల మిస్సింగ్ కేసుల్లో దరఖాస్తు రాగానే కేసు నమోదు చేసి పరిశోధన ప్రారంభించి, వెంటనే ట్రేస్ అవుట్ చేయాలని సూచించారు. విధి నిర్వహణలో అలసత్వం వహించేవారిపై శాఖాపరమైన చర్యలు తప్పవని ఆమె హెచ్చరించారు. సమావేశంలో సిద్దిపేట ఏసీపీ మధు, పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

బాధ్యతలు పెరుగుతాయి

ఉద్యోగోన్నతులతో బాధ్యతలు పెరుగుతాయని సిద్దిపేట సీపీ డాక్టర్ అనురాధ అన్నారు. అడిషనల్ డీసీపీ మల్లారెడ్డికి ఎస్సీగా ఉద్యోగోన్నతి పొందినందుకు కమిషనర్ కార్యాలయంలో ఆయనకు వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఏఆర్ అడిషనల్ డీసీపీ సుభాష్‌చంద్రబోస్, సిద్దిపేట ఏసీపీ మధు, గజ్వేల్ ఏసీపీ పురుషోత్తంరెడ్డి, కమిషనర్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

గుండెపోటుతో రైతు కూలీ మృతి

అందెలో తండ్రికి అంత్యక్రియలు నిర్వహిస్తున్న కూతురు నందిని

మిరుదొడ్డి, డిసెంబర్ 21: గుండెపోటుతో రైతు కూలీ మృతిచెందగా కూతురు తలకొరివి పెట్టి అంత్యక్రియలు నిర్వహించిన ఘటన మిరుదొడ్డి మండలం అందెలో శనివారం చోటుచేసుకుంది. బంధువులు, గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన కారడి నాగరాజు (55) వ్యవసాయంతో పాటు కూలీ పనులు చేసుకుంటూ కుటుంబీకులతో కలిసి జీవనం సాగిస్తున్నాడు. శనివారం మధ్యాహ్నం ఇంటి వద్ద ఉండగా ఛాతిలో నొప్పి వస్తుందని కుటుంబీకులకు తెలిపాడు. వెంటనే అతడిని సిద్దిపేట దవాఖానకు తరలించి చికిత్స చేయిస్తుండగా పరిస్థితి విషమించి తుదిశ్వాస విడిచాడు. మృతుడికి భార్య నర్సవ్వ, కూతురు నందిని ఉన్నారు.

పంటల నమోదు పరిశీలన

బెజ్జంకి, డిసెంబర్ 21: పంటల నమోదు కార్యక్రమాన్ని మండలంలోని పోతారంలో శనివారం జిల్లా వ్యవసాయ శాఖ అధికారిని రాధిక పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పంటల నమోదులో ఎలాంటి తప్పులు దొర్లకుండా నమోదు చేయాలన్నారు. నారుమడి సస్య రక్షణలో చర్యలు తీసుకోవాలని రైతులకు సూచించారు. ఆయిల్‌పామ్ పంటపై ఉద్యానవనశాఖ నుంచి సబ్సిడీ ఉందని, రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఆమె వెంట మండల వ్యవసాయశాఖ అధికారి సంతోష్, ఏఈవోలు ఉన్నారు.

గర్వించదగ్గ మేధావి శ్రీనివాస రామానుజన్

సిద్దిపేట టౌన్: శ్రీనివాస రామానుజన్ జయంతిలో పాల్గొన్న అధ్యాపకులు

గజ్వేల్: గణిత దినోత్సవాన్ని నిర్వహిస్తున్న విద్యార్థులు

చేర్యాల: బహుమతులు అందుకున్న విద్యార్థులతో ఉపాధ్యాయులు

సిద్దిపేట టౌన్, డిసెంబర్ 21: సిద్దిపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గణితశాస్త్ర పితామహుడు శ్రీనివాస రామానుజన్ జయంతి శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సునీత మాట్లాడారు. కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ అయోధ్యరెడ్డి, అధ్యాపకులు మధుసూదన్, ఉమామహేశ్వరి, రాధిక, దీపిక, రెడ్డి, రమ్య, సంగీత తదితరులు పాల్గొన్నారు.

కొండపాక మండలంలో..

కొండపాక(కుకునూరుపల్లి), డిసెంబర్ 21: సాంకేతిక రంగంలో దూసుకువెళ్లడానికి గణితం రాకెట్‌గా పనిచేస్తుందని జిల్లా విద్యాశాఖ అధికారి ఎల్లంకి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. కొండపాక మండలంలోని ఖమ్మంపల్లి ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగిన గణితమేళాకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ గర్వించదగ్గ మేధావి శ్రీనివాస రామానుజన్ అన్నారు.. గణిత ఉపాధ్యాయుడు విజేందర్‌రెడ్డి విద్యార్థులకు జామెట్రీ బాక్సులు అందజేశారు. కార్యక్రమంలో మండల విద్యాధికారి పి.శ్రీనివాస్‌రెడ్డి, నోడల్ అధికారి విఠల్, ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాస్‌రెడ్డి, అమ్మకమిటీ అధ్యక్షురాలు మమత, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మోడల్ పాఠశాలలో...

గజ్వేల్, డిసెంబర్ 21: తెలంగాణ మోడల్ పాఠశాలలో గణిత దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల, కళాశాలలో విద్యార్థులు వైజ్ఞానిక ప్రదర్శనలు, క్విజ్ పోటీలు, సాంస్కృతిక కార్యక్రమాలు, రంగుల పోటీలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ వన్నీసా, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

కడవేర్గులో గణిత ప్రతిభా పరీక్ష

చేర్యాల, డిసెంబర్ 21: మండలంలోని కడవేర్గు ఉన్నత పాఠశాలలో గణిత దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు క్విజ్, పాటలు, ముగ్గులు, ఉపన్యాస పోటీలతో పాటు గణిత ప్రతిభా పరీక్ష నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో హెచ్ఎం చంద్రశేఖర్‌రావు, ఉపాధ్యాయులు రమేశ్, లింగాచారి, రామకృష్ణ, కాంతికృష్ణ, మమత, సాజిదాబేగం, అరుణ, కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

రేబర్తి ఉన్నత పాఠశాలలో ...

మద్దూరు (ధూళిమిట్ట), డిసెంబర్ 21: మద్దూరు మండలం రేబర్తి ఉన్నత పాఠశాలలో గణిత శాస్త్రవేత్త శ్రీనివాస రామానుజన్ జయంతిని పురస్కరించుకొని గణిత దినోత్సవాన్ని నిర్వహించారు. విద్యార్థులకు క్విజ్, ఉపన్యాస పోటీలు నిర్వహించి గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. హెచ్ఎం చంద్రభాను, ఉపాధ్యాయులు సంపత్, చంద్రారెడ్డి, రవి, మల్లేశం, శ్రీనివాస్‌రెడ్డి, రఫత్, ప్రశాంత్, కవిత పాల్గొన్నారు.

రాంసాగర్‌లో ..

రాయపోల్, డిసెంబర్ 21 : మండలంలోని రాంసాగర్ జడ్పీహెచ్ఎస్‌లో విద్యార్థులు,ఉపాధ్యాయులు శ్రీనివాస రామాన్‌జన్ జయంతి జరుపుకొన్నారు.విద్యార్థులకు గణిత శాస్త్రానికి సంబంధించిన పోటీలు నిర్వహించారు. ఎ